సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం


బొమ్మనహాళ్: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


పెద్ద కొట్టాలపల్లిలో నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

బొమ్మనహాళ్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలనను అందిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ కాపు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విప్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. గత ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసిన జగనన్న వాటి పరిష్కారానికి వలంటీర్, సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి మెరుగైన సేవలందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ శివశంకరమ్మ, నాయకులు చంద్రఖర్‌రెడ్డి, లోకేష్, పయ్యావుల సత్యన్న, జి.ఎం నాయుడు, రమేష్, వెంకటాక్షిపతిరెడ్డి, యువరాజ్‌స్వామి, సంజప్ప, బుజ్జి, యోగేశ్వరరెడ్డి, జయరామ్‌రెడ్డి, పరమేశ్వర, కోటేశ్వర రెడ్డి, ఫోటో బసవరాజు, నాగరాజు, దేవన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో పారదర్శక పాలన

విడపనకల్లు: ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ఎంపీపీ కరణం పుష్పవతి, సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, వైస్ ఎంపీపీ సునీతరాణి, జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీడీఓ శ్రీనివాసులు, కార్యదర్శి లలితమ్మ,జెసిఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న తదితరులతో కలసి మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సత్వరమే అందుకోవడానికి సచివాలయాలు, ఆర్బీకేలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పెన్నయ్య, విడపనకల్లు సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ నాయకులు కరకముక్కల, ఆర్.కొట్టాల సర్పంచ్ రామాంజనరెడ్డి, రాజశేఖర్, జయసింహ, ఎంపీటీసీ మహేష్, శ్రీనివాసులు, భీంరావు, మురళి మోహన్ బాబు, లోకేష్, వన్నూరప్ప, ఎం,లక్ష్మీనారాయణ, రుద్ర, లక్ష్మన్న, తలారి నరేష్, పురుషోత్తం, మాలింగప్ప, ధనుంజయ నాయడు, మేకల రామాంజనేయులు, రాముడు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరందించడమే ధ్యేయం


పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని హరేసముద్రం గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టిన తాగునీటి పైప్‌లైన్ పనులకు మంగళవారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తాగునీటి అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చైతన్యకుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపీటీసీ హనుమేష్, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాముడు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి ఆశయం


సొసైటీ ఎరువుల కొనుగోలు కోసం చెక్కు అందజేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: రైతుల సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విడపనకల్లు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల కొనుగోలు కోసం రూ.2.95 లక్షల చెక్కును సొసైటీ చైర్మన్ శ్రీరాములకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విడపనకల్లు సొసైటీ ఆధ్వర్యంలో పాల్తూరు, విడపనకల్లు గొడన్లలో రైతులకు డీఏపీ ఆరు మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు ఆరు మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచారన్నారు. విడపనకల్లు సొసైటీ ద్వారా చీకలగురికి, చాబాల, పాల్తూరు, హావలిగి, ఉండబండ, వి.కొత్తకోట, ధర్మపురి, గడేకల్లుగ్రామాలకు చెందిన 303 మంది రైతులు రూ.3,14,78000 పంట రుణాలు తీసుకున్నారన్నారు.ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, భరత్‌రెడ్డి, సుంకన్న, సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.కోట్లు దోచి .. సెల్ఫీలతో ఫోజులా..?


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డి హీరేహాళ్(రాయదుర్గం): టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ హయాంలో రూ.కోట్లు దోచాడని, ఇప్పుడు సిగ్గు లేకుండా సెల్ఫీలు దిగుతూ ఫోజులు కొట్టడం ఎంతవరకు సమంజసమంటూ రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ మండిపడ్డారు. మంగళవారం డి హీరేహాళ్ మండలంలోని కల్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సురేష్ స్వగృహంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి కాలవ హోదాను మరచి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. బదనహాళ్ వద్ద వంతెన నిర్మాణం టీడీపీ హయాంలో చేపట్టామని సెల్ఫీ డబ్బా కొట్టుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తన హయాంలో వేసిన రోడ్లపై విప్ కాపు తిరుగుతున్నారంటూ మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఇంతవరకూ ఎవరూ కాలవలా మాట్లాడలేదన్నారు. ఈ రోజు వైఎస్సార్‌సీపీ పాలనలో ఊరూరా సచివాలయాలు నిర్మించామని, వాటిలోకి కాలవ వెళ్లొద్దంటే ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. మా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై సెల్ఫీలు పెట్టాల్సి వస్తే రోజులు సరిపడన్నారు. నీరు–చెట్టు ద్వారా దోపిడీకి పాల్పడింది ఎవరో.. సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకులు ఎవరో అందరికీ తెలిసిందేనన్నారు. టీడీపీకి భవిష్యత్తు లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వాల్మీకి నాగరాజు, మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, హనుమంతరెడ్డి, పార్టీ నాయకులు హనుమంతరెడ్డి, తొండె వెంకటేశులు, గౌడ, సురేష్‌యదవ్ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌జే బస్సు సీజ్

కణేకల్లు: బళ్లారి–బీటీపీ డ్యాంకు రాకపోకల పర్మిట్ ఉండి కణేకల్లు–బళ్లారి మార్గంలో తిరుగుతున్న ఎస్ఆర్‌జే ప్రైవేట్ బస్సును రాయదుర్గం ఎంవీఐ వై.విశ్వనాథ్‌రెడ్డి మంగళవారం సీజ్ చేశారు. బస్సును కణేకల్లు పోలీసుస్టేషన్‌కు తరలించి, నిర్వాహకులకు రూ.20 వేలు జరిమానా విధించామన్నారు.

'అభివృద్ధిని అడ్డుకుంటున్న సర్పంచ్'

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో అభివృద్ధి చేస్తుంటే సర్పంచ్, టీడీపీ నాయకులు అడ్డుకొంటున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ మద్దతుదారైన సర్పంచ్ వన్నమ్మ, కొంతమంది టీడీపీ నాయకులు బొమ్మనహాళ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారన్నారు. గ్రామంలో ఏ వీధి చూసినా అధ్వానంగా ఉందని, రోడ్లపై మురుగు పారుతోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు బొమ్మనహాళ్‌ను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయాలని చూస్తుంటే టీడీపీ సర్పంచ్ అడ్డుకుంటున్నారని విమర్శించారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు 'మా ప్రభుత్వంలో అది చేశాం..ఇది చేశాం..' అంటూ సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఒక్కసారి బొమ్మనహాళ్‌కు వచ్చి ఇక్కడ ఎంత అధ్వానంగా ఉందో సెల్ఫీలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, యువరాజ్‌స్వామి, సంజప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ రాజేష్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారు ఆధార్ కార్డు తీసుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని కోరారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మంటపంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని నిర్వాహకుడు శివకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఆర్య వైశ్య యువజన, మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆస్పత్రి వైద్యులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు కోరారు.

అధిక దిగుబడికి పట్టు బడి

బొమ్మనహాళ్: భారీగా పట్టుగూళ్ల ఉత్పత్తే లక్ష్యంగా పట్టుపరిశ్రమ శాఖ చర్యలు చేపట్టిందని ఆ శాఖ కళ్యాణదుర్గం ఏడీఏ ఉషావర్ధిణి అన్నారు. మంగళవారం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పట్టుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ వైఎస్సార్ పట్టుబడి కార్యక్రమం ద్వారా మల్బరీ మొక్కలు నాటడం మొదలు పట్టుగూళ్ల ఉత్పత్తి వరకు ప్రతి వారం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం పట్టుసాగులో మెలకువలు, పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ వెంకటేశులు, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి ప్రాణాలకు భరోసా


హైదరాబాద్ సిటిజన్ ఆస్పత్రిలో చిన్నారి స్ఫూర్తి బయోమెట్రిక్ తీసుకుంటున్న వలంటీర్ వంశీకృష్ణ

వలంటీర్లకు వందనం

రాయదుర్గం: పట్టణంలోని 4వ సచివాలయం 6, 9వ వార్డుల్లోని వంద ఇళ్లకు వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న మీనుగ వంశీకృష్ణ సంక్షేమ పథకాలు చేరవేయడంలోనే కాదు .. సేవల్లోనూ మానవత్వం చాటుకుంటున్నాడు. తన క్లస్టర్ పరిధిలోని కురుబ మల్లికార్జున, మంజుల కూతురు స్ఫూర్తి అనే చిన్నారి తలసీమియా వ్యాధితో బాధపడుతోంది. వైద్య ఖర్చుల కోసం పేద దంపతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని వలంటీర్ దృష్టికి తీసుకెళ్లడంతో పైసా ఖర్చులేకుండా తలసీమియా పింఛన్ మంజూరయ్యేలా కృషి చేశాడు. ప్రతి నెలా రూ.10 వేలు అందజేస్తూ పాప ప్రాణాలకు వలంటీర్ భరోసాగా నిలిచాడు. ఇటీవల వ్యాధి ముదిరింది. క్యామోథెరపీ ట్రీట్‌మెంట్ కోసం హైదరాబాద్‌లోని సిటిజన్ ఆస్పత్రిలో చిన్నారిని తల్లిదండ్రులు చేర్చారు. వైద్య ఖర్చుల కోసం డబ్బు అవసరం కానుందని పేద దంపతులు విజ్ఞప్తి చేయడంతో వలంటీర్ పైసా ఆశించకుండా సొంత ఖర్చులతో గత నాలుగు నెలల నుంచి హైదరాబాద్‌కు వెళ్లి పింఛన్ అందజేస్తూ మానవత్వం చాటుకుంటున్నాడు.

వలంటీర్ సేవలు వెలకట్టలేనివి



వలంటీర్ సేవలు వెలకట్టలేనివి. తలసీమియాతో బాధపడే మా చిన్నారిని ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.10 వేలతో ప్రాణాలు కాపాడుకున్నాం. ఆ డబ్బును చేర్చే విషయంలో వలంటీర్ చూపుతున్న మానవత్వం మరువలేనిది. హైదారాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నా కుమార్తె వద్దకు ప్రతి నెలా సొంత ఖర్చులతో చేరుకుని వేలిముద్ర ద్వారా నగదు అందజేస్తున్నాడు. నిజంగా దేవుడే వలంటీర్ రూపంలో వచ్చి సాయం చేస్తున్నట్టుంది.

– కురుబ మల్లికార్జున, చిన్నారి తండ్రి, రాయదుర్గం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుమ్మఘట్ట: మండలంలోని ఆర్.కొత్తపల్లిలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉరవకొండ: మండలంలోని పెద్దకొకుంట్లలో బుధవారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన


విడపనకల్లు: పెద్ద కొట్టాలపల్లిలో సర్టిఫికెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి


గూళ్యపాళ్యంలో సర్టిఫికెట్ అందచేస్తున్న జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి. రా జశేఖర్‌రెడ్డి

విడపనకల్లు: ప్రజల చెంతకే పాలన అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొట్టాలపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అర్హులకు సర్టిఫికెట్లు అందించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీత, జెడ్పీటీసీ హనుమంతు, సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, మాజీ సర్పంచ్ భీమ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, నాయకులు భీమ్‌రావు, వన్నూరప్ప, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ(వజ్రకరూరు): వజ్రకరూరు మండలంలోని గూళ్యపాళ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి హాజరై 764 మందికి సర్టిఫికెట్లు అందజేశా రు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుశీలారాణి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ విజయలలి త, సర్పంచులు లక్ష్మయ్య, తిరకమ్మ , సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నా రు.

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ శేషారెడ్డి,ఎంపీడీఓ ఎంకే బాషా, సర్పంచ్ నాగమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు రామ్మోహన్, రమేష్, పంచాయతీ కార్యదర్శులు శివరంజని, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని విరుపాపల్లి , ఎర్రగుడి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ ఓబులేసు, సర్పంచ్‌లు ఉమాపతి, ప్రకాశ్‌రెడ్డి, రామ్‌మోహన్, ఎంఈఓ మల్లారెడ్డి, డీటీ హుస్సేన్ పీరా, వైకేపీ ఏపీఎం ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఈస్ట్ కోడిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీఓ శంకర్, ఎంపీపీ మారుతమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, ఈఓఆర్డీ బాలాజీ, సచివాలయ కన్వీనర్లు లక్ష్మన్న, కేశవ్‌గౌడ్, వన్నప్ప, తిప్పేస్వామి పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని గొల్లపల్లి,చెన్నంపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, ఆర్ఐ కిరణ్, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ బాలకిషన్ , వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ తలారి గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, ఎంపీఈఓ మైథిలీ, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వరరెడ్డి , సర్పంచ్ భారతి, సచివాలయాల కన్వీనర్ తిమ్మరాజు, పార్టీ మండల కన్వీనర్ శివన్నయాదవ్, మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎస్ హళ్లి (బానేపల్లి)లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ విద్యావతి, సర్పంచ్ గొల్ల చంద్రకళ, నాయకులు శివారెడ్డి, రాయంపల్లి రామంజినేయులు, బీఎస్ హళ్లి తిప్పేస్వామి, అయ్యప్ప, మండల సచివాలయాల కన్వీనర్ మురహరి, ఎంపీడీఓ కొండయ్య, డిప్యూడీ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. కాగా కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.

గుమ్మఘట్ట: మండలంలోని గలగల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ హేమక్క, ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, వైకేపీ ఏపీఎం కళానాయక్, పంచాయతీ కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు

బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్పెషలాఫీసర్ తిప్పేస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ కోత్తూరు తిమ్మప్ప, నాయకులు అనంతరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పరామర్శ


తిమ్మప్పను పరామర్శిస్తున్న కాపు భారతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 5వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మప్ప ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు దెబ్బతిని చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు డిష్ గోవిందు, ఫకృద్దీన్, జకాతి కిష్ట తదితరులు తిమ్మప్ప ఇంటికి వెళ్లి పరామర్శించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బ్రహ్మసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ దాసానాయక్, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని పిల్లలపల్లి మండల పరిషత్ పాఠశాలలో 'జగనన్న గోరుముద్ద'ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్ప, వీఆర్వో మర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి కవిత , పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్నహోబిలంలో ప్రశాంతంగా వేలం


వేలం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో తలనీలాలు, టెంకాయలు, కొప్పరిచిప్పలు, పాత్రసామాన్లు బాడుగకు ఇవ్వడానికి మంగళవారం వేలం నిర్వహించారు. ఈఓ విజయ్‌కుమార్, పర్యవేక్షణ అధికారురి అక్కిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో తలనీలాలను రూ.52 లక్షలు, టెంకాయల విక్రయహక్కును రూ. 23.30 లక్షలకు ప్రొద్దుటూరుకు చెందిన పుల్లయ్య అనే పాటదారుడు దక్కించుకున్నాడు. పాత్ర సామాన్లు బాడుగకు ఇచ్చే హక్కును ఆంజినేయులు రూ. 5.40 లక్షలకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పల వేలానికి సరైన ధర రాకపోవడంతో.. మరోసారి వేలం నిర్వహిస్తామని ఈఓ తెలిపారు. వేలం సజావుగా సాగేందుకు పోలీసులు పోలీసు బందోబస్తు నిర్వహించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి


దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆశాబేగం

కళ్యాణదుర్గం: సైబర్ నేరగాళ్లపై దుకాణదారులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆశాబేగం సూచించారు. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో మంగళవారం ఏఎస్ఐ నారాయణరెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల కర్ణాటక ప్రాంతం నుంచి ముఠా సభ్యులు పట్టణానికి వచ్చి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. అలాంటి అపరిచిత వ్యక్తులు ఫోన్ పే వేయిస్తామని డబ్బు ఇవ్వాలంటూ వస్తే తిరస్కరించాలన్నారు. అనుమానిత వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

21 నుంచి ప్రత్యేక ఓటరు నమోదు


మాట్లాడుతున్న తహసీల్దార్ ఈరమ్మ

ఉరవకొండ: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకూ ఇంటింటికీ ఓటరు నమోదు పరిశీలన కార్యక్రమాన్ని బీఎల్‌ఓలు విజయవంతం చేయాలని ఉరవకొండ ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈరమ్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మునీంద్ర, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రత్యేక క్యాంపెన్‌లో బీఎల్‌ఓలు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటరు జాబితాలో డోర్‌నెం లేని ఓటర్లకు ఖచ్చితమైన డోర్‌నెం గుర్తించాలన్నారు. నెల రోజుల పాటు జరిగే ప్రత్యేక క్యాంపెన్‌ను విజయవంతం చేయాలన్నారు.

సంక్షిప్త సమాచారం

సీజనల్ వ్యాధులపై అవగాహన

బొమ్మనహాళ్: స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హరేసముద్రం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలం సమీపించిన తరుణంలో మలేరియా, డెంగీ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ రుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయలేదంటూ రైతు నిరసన

బొమ్మనహాళ్: కొన్నేళ్ల కిందట భూమిని కొనుగోలు చేసి సాగులో ఉన్నప్పటికీ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయడం లేదని విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన తమ్మినేని తార్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు న్యాయం చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన ఆందోళన చేపట్టారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతు కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్ట గ్రామ పొలం 329బీ సర్వేనెంబర్‌లో 8.10 ఎకరాల భూమిని సాగులో ఉన్నా, 17 ఏళ్లుగా వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భూ సర్వేకు సహకరించండి

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'శాశ్వత భూహక్కు–భూరక్ష' ద్వారా నిర్వహించతలపెట్టిన భూ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ రజాక్‌వలీ రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మాల్యం, రచ్చుమర్రి గ్రామాల్లో మంగళవారం 'శాశ్వత భూహక్కు–భూరక్ష' కార్యక్రమంపై రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూసమస్యలకు చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో బుధవారం నుంచి భూ సర్వే ప్రారంభిస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రఘురామిరెడ్డి, ఆర్ఐ అశ్వర్థనారాయణ, మాల్యం వీఆర్వో రామ్మూర్తి, రచ్చుమర్రి రూపేష్, సర్వేయర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

భూ హక్కు పథకంతో ప్రయోజనాలు

ఉరవకొండ(వజ్రకరూరు): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్, జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో భూ హక్కు–భూరక్ష పథకంపై గ్రామసభ ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ ఫిరోజ్‌భాను, మండల సర్వేయర్ మంజుల, వీఆర్వోలు అరుణ, నూర్‌మహమ్మద్, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కోనేరు' సిఫారసులు అమలు చేయాలి

కళ్యాణదుర్గం: కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి సూచించారు. స్థానిక షాదీమహల్‌లో మంగళవారం ఆంజనేయులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అటవీ, బంజర్లు, పొరంబోకు భూములు, పోడు భూములు సాగు చేస్తున్న పేదలకు సాగుహక్కు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న పేదలకు భూ హక్కులు కల్పించేలా కోనేరు రంగరావు సిఫారసులను అమలు చేయాలని సూచించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు నాగమణి, గిరిజన సమాఖ్య నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.